# తద్దినాల సుబ్బారావు కథ



ఉరగాకృష్ణమోహన్‌రావు

పెళ్ళిళ్ళు స్వర్గంలో ఏర్పాటౌతాయిట — అని ఒక ఇంగ్లీషు వాడు అన్నాట్ట — అని మా సుబ్బారావు అన్నాడు. ఈ మాట మీరైతే నమ్మేస్తారు; నేను నమ్మను. నేనెరిగున్నంతగా సుబ్బారావును మీరూ ఎరిగుంటే — మీరూ నమ్మరు!

అసలు సుబ్బారావుకి పెళ్ళి కాలేదు వాళ్ళింటో నాకు తెలుసున్నంతవరకు ఇద్దరికే పెళ్ళయింది — వాళ్ళ అమ్మకీ, నాన్నకీ। వాళ్ళిద్దరూ సుబ్బారావు పుట్టక ముందే చచ్చిపోయారని తెలిసినవాళ్ళు అంటారు సుబ్బారావు పుట్టగానే. ఇద్దరూ అతని ముఖంలోకి తెల్లబోయి చూసి. 'హా, కుమారా!' అంటూ ఏకగ్రీవంగా దశరథుడిలా అరిచి చచ్చిపోయారని మరి కొందరంటారు. అప్పట్నించీ కిణ్వాషహా.

ఆశ్రమంలో ఒకుపాదును పాలనలో కాంతుల పెరిగి ... సుబ్బారావు పెరిగాడనీ ... మెజారిటీ ఉన్న చోట పెరగడం వల్ల కళంతల ఆలా పెరిగితే. పశువుల మెజారిటీ ఉన్న చోట పెరగడంవల్ల సుబ్బారావు ఇలా అయ్యాడనీ అందరూ అంటారు. మొత్తమ్మీద సుబ్బారావుకి పెళ్ళి కాలేదు.

ఇంకో మాట, సుబ్బారావుకి ఇంగ్లీషు రాదు. అంటే—'గుడ్ మార్నింగ్' 'వాటీజ్యువర్ నేమ్' వంటి మూడో, నాలుగో, పదో ముక్కలు తప్పితే వచ్చునుగాని, వాటి అర్థాలు అదే వరసలో తెలియవు. మరి ఈ కాలంలో ఇంగ్లీషు రాని ఆడపిల్ల లేదు. అందువల్ల పెళ్ళైన పిల్లలంతా ఆతన్ని పెళ్ళాడు పిల్లలం కామని చెప్పేవారు. 'ఇంగ్లీషు మాటాడొద్దురా!' అని సుబ్బారావు ఫేన్స్ అసోసియేషన్ సభ్యులం మేమంతా వాణ్ణి ఎంత బ్రతిమాలుకున్నా. వాడు ఒప్పుకోవి. తీరా పెళ్ళికూతుర్ని చూడగానే ఉద్రేకపడి, ముద్దుగా అని తను అనుకున్నట్టుగా మొహం పెట్టి గద్గద స్వరంతో. 'వాటీజ్యువర్ నేమ్?.... మై నేమీజ్ జుబ్బారావ్' అనేవాడు. ఒక్కొక్కప్పుడు వాడికి ఉద్రేకం పెళ్ళికొడుకు తండ్రిని చూసినా, మేనమామని చూసినా కూడా 'ఫిట్'లా వచ్చేది.

హోమియోపతీలో ఉద్రేకం రావడానికీ రాకుండా ఉండడానికీ మందులుంటాయని ఎవరో చెప్తే, చందా వేసుకు మందిప్పించాం. డాక్టరుగారు—'ఏ చేత్తో అన్నం తింటావ్? ఏ కాలితో నడుస్తావ్? ఎడం కాలా? కుడి కాలా? ఏ కంటితో చూస్తావ్? ఏ పంటితో నములుతావ్?' అంటూ ప్రశ్న వేసి, అమోఘమైన మందిచ్చారు. ఐతే- హోమియోపతీలో రోగం తగ్గేముందు, ఒకసారి పెరుగుతుందట. సుబ్బారావుకి ఉద్రేకం బాగా పెరిగిపోయి. కనబడిన వాడినల్లా 'వాటీజ్యువర్ నేమ్' మై నేమీజ్ జుబ్బారావ్' అని షేక్ హేండివ్వడం మొదలెట్టాడు. ఒకసారి కోఠీలో ఊపిరి తిరక్కుండా బళ్ళకీ, బస్సులకీ, కార్లకి దారి చూపిస్తున్న, పోలీసబ్బాయిని సుబ్బారావు పలకరించాడు. అతను కంగారు పడి, ఇతన్ని తప్పించుకునే ప్రయత్నంలో చేతులు గిరగిరా తిప్పేసే సరికి, బస్సులు కార్లు బళ్ళు హఠాత్తుగా ఒక దానిలోకి ఒకటి వెళ్ళిపోయి, జనాన్ని మార్చేసుకున్నాయి. పాపం పోలీసు జవాన్ శెలవుపెట్టి వెళ్ళిపోయాడు మేము సుబ్బారావుకి మత్తుమందిచ్చి, మేడమెట్ల గదిలో పడికో పెట్టాం వారంరోజులు ఎవరికీ కనబడకుండా.

ఆయుర్వేదం చూశాం; యూనాని; ప్రకృతి వైద్యం చేయించాం.

"పోపీ ఆపరేషన్ చేయిద్దాం' అన్నాడు మాలో ఒక అప్పారావు. 'సీ మొహం. ఉద్రేకానికి ఆపరేషనేమిటి? ఇదేమైన తల నొప్పా తల తీసెయ్యడానికి?' అన్నాడు

మాలోనే ఇంకొకడు వెంకట్రావు పోసి ఇంజెక్షన్లు ఇప్పిద్దాం పెన్సిలిన్ ఇస్తేసరి. ఈ రోజుల్లో ఏదో ఒకదానికి పాతిక పరకా ఇంజక్షన్లు అంతా పుచ్చుకొంటూనే ఉన్నారు' అన్నాడు అప్పారావు. ఇంజక్షన్లయితే నేనే ఇవ్వగలను. మీరంతా సాయంపడితే' అన్నాడు కామేశ్వర్రావు. వాడు మెడిసిన్ మూడో సంవత్సరం ఫెయిలయినప్పట్నించీ. నాటకాల్లో డాక్టరు వేషం తప్ప మరోటి వెయ్యడంలేదు. రోగి బాగా నటించక పోయినా. రోగి పక్కన డాక్టరు వేషంలో కామేశ్వర్రావు నిలబడేసరికి ప్రేక్షకుల్లో పెద్దవాళ్ళు పిల్లలు తల్చుకు తల్చుకు ఏడుస్తారు. రోగి చచ్చిపోయే సీనుల్లో, వాడు పెదవి విరవడం చూసి తీరాల్సిందే గాని చెప్పనలవి కాదు.

'మా సాయం దేనికి?' అన్నాం మేము. ''సుబ్బారావుకి ఇంజషన్ ఇవ్వడం అంటే సామాన్యంట్రా? ఫారెన్ నీడిల్సు పనికిరావు ఇండియన్‌వే దళసరివి కొనుక్కురావాలి. ఒకటి విరిగిపోతే. వాడ్డానికి రెండో మూడో స్పేర్‌గా పెట్టుకోవాలి' అన్నాడు కామేశ్వర్రావు. 'ఇంతకీ మా సాయమందేనికి?' అన్నాం మేము. 'సుబ్బారావుని పట్టుకోడానికి ఒక జత మనుష్యులు కావాలిగా? పెద్ద సూది గుచ్చేటప్పుడు బయటకి బలమంతా పట్టి లాగేటప్పుడూ. నా జబ్బ గట్టిగా పట్టుకోడానికి ఒకరిద్దరు కావద్దూ? అన్నాడు కామేశ్వర్రావు. మాకు నిజమేననిపించింది. 'సుబ్బారావు ఇంజక్షన్ సహాయకోప సంఘం' అని ఒక ఉపసంఘాన్ని వేసుకున్నాం.

ఈ కోప సంఘం గట్టిగా పనిచేయాల్సిన అవసరమే ఏర్పడలేదు. సుబ్బారావుకి ఇంజక్షన్ ఇవ్వడం కోసం కామేశ్వరరావుకి పుష్టికరమైన ఆహారం ఇచ్చిన తర్వాత ఇంజక్షన్ సూదుల్ని నిగనిగలాడేటట్టు. చింతపండుతో తోమిన తదుపరి, సుబ్బారావుకి మత్తుమందు ఇచ్చాం ఇచ్చాం అంటే-మత్తుమందు తినడానికి గాని. తాగడానికి గాని, పీల్చడానికి గాని సుబ్బారావు ఒప్పుకోలేదు. తన తరఫున డాక్టరుగాని. కాంపౌండరు గాని. మత్తు

---

తద్దినపు గారెలు రుచిచూసి, చేసిన వాళ్ళ వయస్సు అంచనా వెయ్యొ వద్దు. పప్పులో కాలు వేస్తారు. సుబ్బారావు గతే మీకూ పట్టుంది——


---

వాసన చూస్తే చాలన్నాడు. అందువల్ల సుబ్బారావుకి ఇంజక్షన్ ఇవ్వడానికి వీలున్న చోట్లన్ని కామేశ్వరావు మేపుగిపి చూపించిన తర్వాత మేమంతా ఇంటూ మార్కు పెట్టిన చోటల్లా స్థానికంగా మత్తుమందు పులిమాం. ఈ మందు పులిమిన చేతుల్ని మామా ముక్కులకు రాసుకున్నాం కాబోలు—కామేశ్వరావుతో సహ మా కందరికీ స్పృహ వచ్చేవరికి. సుబ్బారావు మెలకువగానే ఉండి-కళ్ళు మూసుకుని. 'హా! ప్రియా! భానుమతీ! వాజేజ్యవర్ నేమ్! మై నేమీజీ జుబ్బారావు అంటున్నాడు

సుబ్బారావు ప్రేమలో పడేముందు కాని. పడుతూ కాని. పడిన తర్వాత కాని. మాట వరసకైనా మాకు చెప్పలేదు. ఒక్కొసారి రెండుడు మంచినీళ్ళు తాగి. కళ్ళు తేలేసిన ఉదాహరణలు ఉన్నాయి కాని. అవి ప్రేమలక్షణాలని మేము అనుకోలేదు. 'చూపి-మాపి ప్రేమలో పడ్డ వాడికి ఇంజక్షన్ ఎలా ఇవ్వమురా?' అన్నాడు కామేశ్వరావు 'ఏం?' అన్నాము మేము ప్రేమోన్మాదంలో ఉన్న వారికి మస్క్యులర్ ఇంజక్షన్ ఇవ్వాలో. ఇంట్రా వీనస్ ఇవ్వాలో మెడిసిన్ మొదటి మూడు సంవత్సరాల్లోనూ చెప్పలేదట.... మేము ఇంజక్షన్ సహాయకోప సంఘాన్ని వెంటనే రద్దుచేసి, వాడి ప్రేమ (వాడి అనగా 'వాడైన' అని అర్థం 'సుబ్బారావుగాడి' అని అర్థం నంబర్ టూ) సహాయ కోప సంఘాన్ని స్థాపించాం.

'ఎవరై ఉంటుందిరా ఈ భానుమతి!' అన్నాడు అప్పారావు. నేనెరుగున్న ఒక అమ్మాయి నాటకాల్లోనూ. సినిమాల్లోనూ వేస్తూంటుంది. ఆ అమ్మాయేమో.'' అన్నాడు. కామేశ్వరావు ఒకసారి ఆ అమ్మాయి ఒక నాటకంలో చచ్చిపోతూంటే వీడు డాక్టరు వేషం వేసి ఆమె నాడి చూపి పెదవి విరిచాట్ట 'ఆ అమ్మాయి పేరు భానుమతి కాదుగా?' అన్నాడు వెంకట్రావు 'ఔను కాదు' అన్నాడు కామ్ 'వేషంలో పేరు భానుమతే' అన్నాడు 'నీ మొహం' అన్నాం మేము 'ఏక గ్రీవంగా కామ్ మొహం మడుచుకున్నాడు 'ఈ భానుమతి ఎవరో చెప్పరా ప్రాణాలతోనో లేకుండానో ఎలాగో అలాగ పట్టుకు తెస్తాం' అని బ్రతిమాలుకున్నాం మేము సుబ్బారావుని వాడు చెప్పడు. మాలో అంజనేయులని సబిన్స్పెక్టరు గారి మనవడున్నాడు. వాడితో చెప్పాం చివరకి వాడు నెల తిరిగేలోగా 'భాను—' తో ప్రారంభమై. మతిలేని వాళ్ళనీ పది హేనుగురినీ, మతి ఉండి భానులేనివి ముగ్గురునీ. భానుమతి రెండూ గల ఒక్కరినీ వివరాలు పట్టుకొచ్చాడు తద్దినాల భానుమతి పేరు చెప్పగానే బావురుమన్నాడు సుబ్బారావు.

తద్దినాల భానుమతి అందంగా ఉంటుందని చెప్పడానికి వీల్లేదు. అనవలా.




ఇడ్లీలా, పొట్లకాయ పెరుగు పచ్చడిలా తెల్లగానూ ఉండదు: ఉప్మాలా, రవా కేసరిలా నా జిగ్గానూ ఉండదు ఎక్స్ట్రాగా పొంగిన బూరెల్లాంటి బుగ్గలతో, రోస్టుచేసిన పెసరట్టు రంగులో. నూనె ఎక్కువగా పీల్చుకున్న గారెలా ఉంటుంది. కాని లవీజ్ బ్లైండు అన్నాడు. ఇంగ్లీషువాడు ఆవిడ తద్దినం గారెలా ఉండడమే సుబ్బారావు కొత్త ఆకర్షణ.

సుబ్బారావుకి తద్దినాలన్నా: తద్దినం గారెలన్నా ఇష్టం అని మీకెన్నడూ చెప్పలేదను కుంటాను. ఇంక నా మొహం. నేను మీకేం చెప్పినట్లు ఇందాకట్నించీ? వినండి. 'బినా తద్దిన్, గారెల్ నహీం బినాగారెల్ భాన్మత్ నహీం। ఔర్—సునో సునోయే దునియావాలో-బినా భాన్మత్ సుబ్బారావ్ నహీం।' ఇది సుబ్బారావు ఫిలాసఫీ।

అసలు సుబ్బారావుకి తద్దినాలంటే ఇష్టం. కూచుని ఎప్పుడో చచ్చిపోయిన వాళ్ళని రమ్మని ఆహ్వానిస్తూ, బ్రతికున్న వాళ్ళ ఆఫీసు టైముకు సరిపోయేటట్టు మంత్రం చెప్పగల బ్రాహ్మలు; జలతరంగిణి వాయించే ఆర్టిస్టులా నాలుగు కూరలూ, నాలుగు పచ్చళ్లు. మనకి అట్టే తేడా తెలియకుండా, ఒకేసారి వండి వడ్డించగల

వంటావిళ్ళు :—ఈయనకి తెలియకుండా ఆయనకీ, ఆయనకి తెలియకుండా ఈయనకీ కాఫీ ఇచ్చి తద్దినాల సాంప్రదాయాల్ని చేతనైనంతవరకూ పరిరక్షిస్తున్న మోడరన్ ఇంటావిళ్ళు;—ఇవన్నీ ఇష్టమే సుబ్బారావుకి

తద్దినాలంటే ఇష్టమని ఒక మూల కూచుంటే సరిపోతుందా? మానవ ప్రయత్నం ఉండాలి. మనుష్యులు సక్రమంగా చచ్చిపోతే తప్ప, తద్దినాలు రూలు ప్రకారం రావు ఒక రోజున సుబ్బారావు ఎరుగున్న వాళ్ళు ముగ్గురు చచ్చిపోయారు. చూస్తూండగా ఏడాదేడాదీ వీళ్ళ ముగ్గురి తద్దినాలో ఒక రోజున తగలతాయని తలచుకు. తలచుకు ఏడ్చాడు సుబ్బారావు— ఆ ఇళ్ళ వాళ్ళకంటె కూడా. ఇది అతివృష్టి. తర్వాత వారంరోజులు ఎవరూ చావలేదు. ఎరుగున్నవాళ్ళు. ఇది మరీ అనావృష్టి. ఒక రోజు రోజల్లా ఏడ్చాడు సుబ్బారావు.

ఈ సందర్భంలోనే ఒక దీర్ఘ కాలిక ప్రణాళిక ఒకటి రూపొందించి, అది అమలులోకి వచ్చేందుకు కాళ్లు అరిగేటట్టు తిరిగాడు. అతని కడుపులో తద్దినంగారెలకంటె, కాళ్ళ చెప్పులు అగిరి పోయాయి ఈ సందర్భంలో, రోజూ ఉస్మానియా ఆసుపత్రికి వెళ్ళి, తను ఎరుగున్న వాళ్ల ఎవరు చావడానికి సిద్ధంగా ఉన్నారో కనుక్కునేవారు. విదియనాడు ఒక పరిచయస్థుడు చచ్చిపోతే. చస్తే మరొకణ్ణి చావనిచ్చేవాడు కాదు తదియ వరకు-డాక్టర్లతో చెప్పి! తదియనాడు ఎవరూ చావకుండా ఉంది, చవతినాడు ఇద్దరు పోయేటట్లుగా ఉంటే, అందులో ఒకరికి ఎందుకైనా మంచిదని తదియనాడే ఏర్పాట్లు చేయించేవాడు-డాక్టర్లతో చెప్పి! మొత్తానికి సాధించాడు 'వన్‌డే-వన్‌తద్దినం' ప్రణాళికని

ఒక రోజున ఒక సీతమ్మగారి తద్దినం దాదాపు ఐపోయి, సుబ్బారావు తృప్త్యావస్థలో ఉన్నప్పుడు, అతని మనసులో విపరీతమైన ఒక సంఘర్షణ చెలరేగింది. నాలిక, అతనిని. 'ఒకటి రెండు గారెలు వేయించుకో' అంది. అదే క్షణంలో కడుపు; అతనిదే, ఒద్దు అని గర్జించింది, ఆ క్షణంలోనే అతని చెవులకి ఒక తియ్యటి కంఠం 'ఒకటి రెండు గారెలు వేయించుకోండి' అన్నట్టు వినవచ్చింది ఆ కంఠం చచ్చిపోయిని సీతమ్మదేమోనని భయపడి కళ్లుమూసుకొని, తియ్యగా ఉంది కాబట్టి సీతమ్మది కాదని తేల్చుకొని కళ్లు తెరిచాడు సుబ్బారావు. ఎదురుగా గారెల పళ్ళెం చేత్తో పట్టుకొని భానుమతి! సుబ్బారావు హృదయంలో హఠాత్తుగా ఒక హండ్రెడ్ కేండిల్ పవర్ బల్బు వెలిగింది.

సుబ్బారావు భానుమతిని ప్రేమించాడు లవ్ ఈజ్ బ్లైండు అని ఇంగ్లీషు వాడన్నాడని తెలియకపోయినా గుడ్డిగా ప్రేమించాడు. పది తలకాయలున్న రావణాసురుణ్ణి మండోదరి ప్రేమించలేదా? 'అతని నెత్తి మీద గంగ ఉంది. చెబితే వినవే' అని వాళ్ళ అమ్మా, నాన్నా మొత్తుకున్నా, వినకుండా పార్వతి శివుణ్ణి ప్రేమించలేదా? అలాగే, సుబ్బారావూ భానుమతిని ప్రేమించాడు. ప్రేమలో పడిన తర్వాత, కష్టాలు పడటం తప్పదని మనందరికీ తెలుసు. జూలియట్ అనే అమ్మాయిని ప్రేమించి రోమియో అనే కుర్రాడు, ఆ అమ్మాయి ఎడ్రసు కనుక్కోడానికి బాల్కనీలు అన్నీ

తెగవేతికాదని మనకి తెలుసు. దుష్యంతుడనే అబ్బాయిని శకుంతల అనే అమ్మాయి ప్రేమించి ఎన్ని కష్టాలు పాలయిందో మనకీ కాళిదాసుగారికీ, కందుకూరి వీరేశలింగం పంతులుగారికీ తెలుసు. నలుడూ దమయంతీ అనే అబ్బాయీ అమ్మాయి ప్రేమించుకుని, హంస ద్వారా సందేశాలు కూడా పంపుకొని, చివరికి ఒక దశలో, బట్టలు వెయ్యడానికి ఒంటిలేకుండా, ఒంటికి వెయ్యడానికి బట్టలు లేకుండా ఎలా బాధపడ్డారో మనకి, శ్రీహర్షుడుగారికీ, శ్రీనాథుడుగారికీ కూడా తెలుసు. కాబట్టి, ప్రేమికులెవరూ కష్టపడకుండా ఉండరు. ఇది రూలు

సుబ్బారావు కష్టం ఎక్కడ వచ్చిందంటే—భానుమతి అతని హృదయంలో అద్దెలేకుండా కాపురం పెట్టేసిందని మీకు చెప్తాను కదా? ఇంకా ఎంత మంది హృదయాల్లో ఆమె ఇటువంటి కాపురం పెట్టిందో తెలియదు. ఆమె తద్దినంగార్లు (నాయనా, కంపోజిటరు బాబూ, ఆమెకీ తద్దినానికీ మధ్య కొంచెం స్పేసు అట్టేపెట్టు. లేకపోతే అట ఆమె తద్దినమైపోయి సుబ్బారావు గుండె పగిలి చావగల్డు!) దిట్టాలుగా ఆమె (వండిన) తద్దినం గారెలు తినడానికి అనేకంగల కుర్రవాళ్లు ఆమెని ప్రేమించకుండా ఉన్నారంటే సుబ్బారావుకి నమ్మకం కలగలేదు. ఇవి తలచుకున్నప్పుడల్లా అసూయతో అతని గుండెలు మండిపోయేవి. ఈ కష్టం ఇలా ఉండగా, ఆమె అసలు కాపురం ఎక్కడో సుబ్బారావుకి తెలియలేదు.

ఆ చంద్రవదన ఎక్కడ ఉంటుందో కనుక్కొని, మలయ మారుతాలు ఉధృతంగా వీస్తూండే ఒక సంధ్యారుణవేళ హఠాత్తుగా ఆమె ఇంటికి వెళ్ళి, 'అహో, భానుమతీ, ప్రియా, వాటీజ్యువర్ మ్? మైనీమీజ్ జుబ్బారావ్' అనాలి అన్నది సుబ్బారావు మనసులో అర్థంకాని ఒక కోరిక. అటువంటి సమయంలో అందగాడొకడు వచ్చి ఇలా పలకరిస్తే, ఏ భామైనా సిగ్గుపడక మానదు కనుక, భానుమతి సిగ్గుపడి 'కూచోండి, నా పేరు మీకెలా తెలిసింది. అంటుంది. 'నిన్ను మొదటిసారి చూడగానే నీ పేరు భానుమతి అయ్యుండాలి అనుకున్నాను' అంటాడు తను చూసిన ఒక సినిమాలో హీరోలా ఆమె మరింత సిగ్గుపడి—'ఈవేళ మా నాన్నగారి తద్దినం రెండు తద్దినం గారెలు తింటారా?' అంటుంది. 'భానుమతీ, ప్రియా, నీకోసం మీ నాన్నగారిదేకాదు ఎవడి తద్దినం గారెలైనా తింటాను. పెట్టు రెండు కాదు; పన్నెండు పెట్టు. అల్లపచ్చడి కూడా ఒక అర్ధలీటరు వెయ్యి. ఒక వందగ్రాములు నూపచ్చడి కూడా వడ్డించు' అంటాడు తను. ఆమె మొఖం నూనె పీల్చుకున్న గారెలా విప్పారుతుంది. 'కాని ఒక్క షరతు' అంటాడు అతను. మళ్ళా ఆమె భీతహరిణేక్షణలా చూస్తుంది ఒక సెకను. పప్పులా మాడిపోతుంది ఆమె మొహం. 'మరి-నువ్వు కూడా నాతో తినాలి' అంటాడు తను. ఆమె సిగ్గుపడి, నవ్వి చెంగున గంతేసి లోపలికిపోయి, గారెలు పట్టుకొస్తుంది. తినేసి ఇద్దరూ చెయ్యీ చెయ్యీ పట్టుకొని 'గూఢచారి 1117' చిత్రం చూడ్డానికి వెళ్ళిపోతారు.

ఇదంతా ఇలా జరుగుతుందని, కొంచెం తేడాగా, కలలు కంటూండేవాడు సుబ్బారావు. ఇవి కలలుగానే నిలిచిపోయాయి. నిజానికి భానుమతి ఎదురుగా

తనబడ్డప్పుడు. ఆమె మాట వినపడ్డప్పుడు, సుబ్బారావు నోరు పెగిలేది కాదు-గారెలు తినడానికి తప్ప! అసలు భానుమతి పేరు భానుమతి అని తెలియడానికి ఇరవై మూడు తద్దినాలూ, ముప్ఫై ఏడు రోజులూ పట్టింది. తద్దినాల ఎంగేజిమెంట్లు లేని రోజుల్లో, సుబ్బారావు వీధులన్నీ తిరిగేవాడు భానుమతి ఇల్లు వెతుకుతూ. ఆ రోజుల్లో భానుమతి ఎవరింట్లోనో తద్దినం గారెలు వండుతుండేది, అతనికి తద్దినం ఎంగేజిమెంటు ఉన్న రోజునే ఆమె మరో ఇంట్లో వంటకి కుదురుకునేది. సుబ్బారావుకి ఒళ్ళుమండేది. ఒక రోజున రెండు తద్దినాలుండడం వల్ల వచ్చే ఆపద ఇది. సుబ్బారావుకి యమధర్మరాజు మీదా, చిత్రగుప్తు మీదా వచ్చేటంత [illegible]పం వచ్చేది.

కృత యుగంలోనో ద్వాపర యుగంలోనో జ్ఞాపకం లేదు - యమధర్మరాజుకి ఏలి నాటి శని పట్టిన రోజుల్లో, సావిత్రి అనే అమ్మాయికి భయపడి, సత్యవంతుడు అనే అబ్బాయి ప్రాణాలు అతను వాపసు చేయాల్సి వచ్చింది. ఈ విషయం మీకు తెలిసే ఉంటుంది. అప్పుడు తన మొహం ఎవరికీ చూపించలేక, పనంతా చిత్రగుప్తుడికి అప్పచెప్పి, నెల్లాళ్ళు లీవు పెట్టి ఇంట్లో కూచున్నాడు [illegible] రాజు [illegible] పెటపిన వాళ్ళు [illegible] ధర్మరాజుకి బహుశః [illegible] పట్టడంవల్ల కాబోలు, ఒక అధికమాసంలో చచ్చేవాళ్ళల్లో చాల మంది [illegible]

వారు. ఒక నెల్లాళ్ళ పాటు సుబ్బారావు— భానుమతుల కష్టమర్ల ఇళ్ళల్లో రోజు కొక్కొక్క తద్దినమే వచ్చింది.

ఇది సుబ్బారావు ఎంత కాలంగానో ఆశిస్తూ వచ్చిన విషయం. ఆమె కంఠం, గాజుల చప్పుడు, ఆమె పచ్చడి చేస్తూంటే వినవచ్చిన రుబ్బురోలు గడబిడ శబ్దం, ఆమె పోపు వేస్తూంటే వినవచ్చిన మధుర శబ్దాలు, ఆమె గారెలు కాగుతూన్న నూనెతో పడెయ్యగానే వచ్చిన చువ-చువ శబ్దం—ఇవన్నీ రోజూ అతనికి పిచ్చెక్కించాయనే చెప్పాలి. తద్దినం కామందు




Bensons-2141 TEL

భార్య- 'భానుమతమ్మ. కాకరకాయలో కారం కాస్త ఎక్కువే వేశావా!' అంటే చాలు-అంటే ఆమె పేరు వినబడితేనే చాలు—సుబ్బారావు తనువు పులకించేది. అతని ప్రేమ శుక్లపక్ష చంద్రుడిలా అభివృద్ధి చెందింది.

ఐతే-ఒక్కటే వచ్చింది బాధ అతివి ప్రేమతో బాటు సిగ్గు పెరిగి. ధైర్యం కృష్ణపక్ష చంద్రుడిలా క్షీణించడం మొదలెట్టింది. ఆమె కంఠం వినబడేసరికి. ఇతని గొంతులో వెలక్కాయ పచ్చడి అడ్డుపడేది. ఏదో ఊపిరి సలపనట్టుగా ఉండేది. గుండెలు అడ్డంగా కొట్టుకోడం మానేసి, నిలువుగా కొట్టుకోడం మొదలెట్టేవి. ఎదురుగా వచ్చేసరికి ఇతను తల వంచేసుకునేవాడు నోటమాట వచ్చేది కాదు.

ఇది ఇలా ఉండగా, ఒకరోజున భానుమతే పలకరించింది సుబ్బారావుని. ఇతను హాలులో కూచుని తమలపాకులకి సున్నం రాసుకొంటున్నాడు ఆమె గుమ్మం అవతల నిలబడి ఉంది. తను ఇల్లు ఖాళీ చేయాల్సి వస్తూందనీ, ఎక్కడైనా కొంప ఖాళీగా ఉంటే చూపిపెట్టమనీ కోరింది సుబ్బారావుకి మల్లెపూలూ, సన్నజాజీ, చందమామ, కొండవాగూ ఏవేవో గుర్తుకొచ్చాయి. 'కావాలంటే మా ఇల్లు తీసుకోండి. నేను అడవిలో ఉండమన్నా ఉంటాను; నడిబజారులో ఉండమన్నా ఉంటాను; ఆ ఇంట్లోనే స్టోర్ రూమ్‌లో పడుకోమన్నా పడుకుంటాను.' అనాలనుకున్నాడు సుబ్బారావు. పిడికిలి బిగించి, ధైర్యం చిక్కబట్టుకుని మాట్లాడ్డం మొదలెట్టబోయాడు. ఇంతలో ఆమె అంది—తనకీ, తన ఐదుగురు పిల్లలకీ ఒక వంట గదీ, ఒక చూరు గదీ, ఒక స్టోరు గదీ, ఒక హాలూ ఉంటే చాలుట! పెద్దకూతురు కాపురానికి వెళ్ళిపోయినట్టేననీ, పెద్ద కోడలు ఇంకా కాపురానికి రాలేదనీ చెప్పింది

సుబ్బారావు హృదయంలో హఠాత్తుగా ఒకవంద కేండిల్ పవర్ బల్బు మాడిపోయింది.

ఇంత జరిగినా, వాడు మాతో ఎప్పుడూ చెప్పలేదు తద్దినాలకి వెడుతూనే ఉన్నాడు; పరధ్యానంగా గారెలు తింటూనే ఉన్నాడు. ఆ రోజున మత్తుమందు ప్రభావంలో పిల్లలులేని భానుమతి గుర్తుకొచ్చి అలా అరిచాట్ట. సుబ్బారావూ భానుమతీ ప్రణయోదంతాన్ని పరిశోధనలు చేసి తెలుసుకున్న మేము ఇప్పుడు సుబ్బారావుకి వెళ్ళి కూతుళ్ళను చూపించడం మానేశాం. చూపిస్తే పిల్లలెంతమంది?' అని అడుగుతాడేమోనని భయం.